ఊసరవెల్లి చంద్రబాబును నమ్మొద్దు

- అభివృద్ధి, సంక్షేమం జగన్‌తోనే సాధ్యం
- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గంలోని సచివాలయంలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య



వజ్రకరూరు మండలం గడేహోతూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.వి శ్వేశ్వరరెడ్డి తదితరులు

రాయదుర్గంటౌన్: ఊసరవెల్లిలా రంగులు మార్చి ప్రజలను దగా, మోసం చేసే చంద్రబాబును నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య సూచించారు. దేశ రాజకీయ చరిత్రలోనే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి మళ్లీ ఆశీర్వదించాలని కోరుతున్న దమ్ము, ధైర్యం గల ఏకైక నేత సీఎం వైఎస్ జగన్ అన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని 12వ సచివాలయ పరిధిలోని 20, 21వ వార్డుల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విప్ ప్రారంభించారు. తొలుత సచివాలయంలో కౌన్సిలర్లు పైతోట సంజీవప్ప, డిష్ గోవిందుతో కలిసి అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డు ప్రారంభించారు. అనంతరం మారెమ్మగుడి ఏరియాలో పార్టీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా తదితరులతో కలసి వారు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గత ఐదేళ్ల చంద్రబాబు హయాంలో, ప్రస్తుతం జగనన్న పాలనలో సంక్షేమ పథకాలతో పొందుతున్న లబ్ధి, జరుగుతున్న మంచిని ప్రజలు గమనించాలన్నారు.

చంద్రబాబు గజదొంగ..చిన్న దొంగ కాలవ

అధికారంలో ఉన్నంత కాలం రాయదుర్గం అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన టీడీపీ దొంగలు ఈరోజు మోసపు హామీలతో తిరుగుతుండడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో గజదొంగ చంద్రబాబు అయితే రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులు చిన్న గజదొంగ అని ఎద్దేవా చేశారు. 600లకు పైగా హామీలపై అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా మేనిఫెస్టోను మాయం చేసి ప్రజలను నిలువునా మోసం చేసిన నీచచరిత్ర చంద్రబాబుదన్నారు. సంక్షేమ పథకాల అమలుతో మైండ్ బ్లాక్ అయిన చంద్రబాబుకు దిక్కుతోచక జగన్ పథకాలను మేము కూడా కొన్నింటిని అమలు చేస్తాం, మాకు అవకాశం ఇవ్వండి అని దిగజారుతుండడం టీడీపీ అధికార దాహానికి నిదర్శనమన్నారు. మాయగాళ్ల ఉచ్చులో పడకుండా ప్రతి అడుగులో మంచి చేస్తున్న జగనన్నకు రాష్ట్ర ప్రజలు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎన్టీ సిద్దప్ప, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు పద్మజ, శ్రీలక్ష్మి, ఫకృద్దీన్, షబ్బీర్, వన్నూరుస్వామి, మంజునాథ, శ్రీనివాసరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు నజీర్, మాజీ పట్టణ కన్వీనర్ ముస్తాక్, వార్డు ఇన్‌చార్జ్‌లు వైజాగ్ రిబ్కా, బషీర్ అహ్మద్, గోరంట్ల సత్యనారాయణ, గంగాధర్, వంశీ, కొలిమి ఆనంద్, మల్లికార్జున, ఓబ, పవన్‌కుమార్, సచివాలయాల కన్వీనర్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి

విడపనకల్లు/వజ్రకరూరు: సంక్షేమానికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఓ బ్రాండ్ అని మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం విడపనకల్లు మండలంలోని హంచనహాల్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. నవరత్నాలు ద్వారా అన్ని వర్గాల కుటుంబాలకు అండగా నలిచారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి మనమంతా అండగా ఉండి మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. గతంలో హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే టీడీపీ నాయకులు ఓట్ల కోసం మీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తారని, అలాంటి వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.అంతక ముందు పార్టీ జెండా ఆవష్కరించారు.స్థానిక నాయకులతో కలసి సంక్షేమాభివృద్ధికి సంబంధించిన డిస్‌ప్లే బోర్డును కూడా విష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, వైస్ ఎంపీపీ రాకెట్ల పుష్పావతి, సర్పంచు పార్వతి, నాయకులు భీంరెడ్డి, ఉమాశంకర్, భీంరావు, మస్తాన్, కేశన్న, వన్నూరప్ప, కురుబ రమేష్, దేవరాజు, ధనుంజయరెడ్డి, మాధవరెడ్డి, నాగరాజు, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సత్యబాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు,పాల్గొన్నారు.

- వజ్రకరూరు మండలంలోని గడేహోతురు గ్రామ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ముందుగా స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు,సచివాలయ ఉద్యోగుతో కలసి ఆయన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో టీడీపీ నాయకులు మోసపు హామీలతో వస్తారని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి సీఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు కె.సురేంద్ర ,గ్రా మ సచివాలయ కన్వీనర్ కె.పార్వతి, ఎంపీటీసీ నాగలక్ష్మి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, స్థానిక నాయకులు తిమ్మారెడ్డి, పరమేష్, మోహన్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, ఓబుళేసు తదితరులు పాల్గొన్నారు.



విడపనకల్లు మండలం హంచనహాల్‌లో సంక్షేమ పథకాలకు సంబంధించి డిస్ ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



బెళుగుప్ప మండలం రామసాగరంలో బోర్డును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



గుమ్మఘట్ట మండలం రంగసముద్రంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

సీఎం జగన్‌కు అండగా నిలవాలి

కణేకల్లు: సీఎం జగన్‌కు ప్రజలు అండగా నిలవాలని నాయకులు కోరారు. మండలంలోని బెణికల్లు గ్రామంలో మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, సర్పంచు మౌనిక, పార్టీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, మాజీ సర్పంచు జేజీటీ ప్రభాకర్‌రెడ్డి, రామలింగారెడ్డి, శరబయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంత్రకాయల వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: జెడ్పీటీసీ కుమ్మతి మమత, పార్టీ రాష్ట్ర నాయకుడు త్రిలోక్‌రెడ్డి స్వగ్రామం బి.రామసాగరం గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, సర్పంచ్ రామక్క, ఎంపీటీసీ వీరబొమ్మన్న, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని రంగసముద్రం గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ గొని లక్ష్మీకాంతారెడ్డి ఈఓఆర్డీ సురేశ్‌బాబు, పంచాయతీ కార్యదర్శి మోహన్, కె.పి.దొడ్డి సర్పంచ్ రమేష్, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, రంగసముద్రం రామకృష్ణారెడ్డి, నగేష్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, వెంకటనారాయణరెడ్డి నల్ల గోవిందు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని చెలిమేపల్లిలో మంగళవారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బసవరాజు, నాయకులు పాలబండ్ల చంద్రశేకర్ రెడ్డి, తలారి ఆంజనేయులు, చంద్రశేకర్ గౌడ్, జిన్నా మల్లి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

హోరాహోరీగా కబడ్డీ పోటీలు



కబడ్డీ పోటీల దృశ్యం

విడపనకల్లు: మండలంలోని పాల్తూరులో మంగళవారం కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగాయి. గజగౌరీదేవి ఉత్సవం పురస్కరించుకుని మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. పాల్తూరు, ఉద్దేహాళ్ గ్రామాలకు చెందిన 16 జట్లు పాల్గొన్నాయి. పోటీల్లో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలో పాల్తూరు జట్లు విజేతగా నిలిచాయి. ఆ జట్లకు పాల్తూరుకు చెందిన పారిశ్రామిక వేత్త వీర శైవ లింగాయత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దండిన శివానంద నగదు బహుమతి అందజేశారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు పీఈటీ శ్రీనివాసులు, బోగేశ్, నాగరాజు,గోవర్ధన పాల్గొన్నారు.

'గ్రామంలో గొడవలు పెట్టొద్దు'

కణేకల్లు: జక్కలవడికి గ్రామంలో కులం, పార్టీలకు అతీతంగా అన్నదమ్ముల్లా ఉంటున్నామని, రాజకీయాలు చేసి చిచ్చుపెట్టొద్దని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులకు వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతరెడ్డి, వెంకట్రామిరెడ్డి, గిర్రప్పరెడ్డి, బలరాం, టైలర్ వెంకటేశులు తదితరులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మేము ఎప్పుడూ బీసీలను అణగదొక్కలేదన్నారు. బీసీలకు అనుకూలంగా సోదరుల్లా ఉంటున్నామన్నారు. గ్రామంలో చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవద్దని మాజీ మంత్రి కాలవకు విజ్ఞప్తి చేశారు.

ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలు



విజేతలకు నగదు బహుమతిని అందజేస్తున్న ఎస్‌ఐ దుగ్గిరెడ్డి, గ్రామపెద్దలు

కణేకల్లు: మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామంలో గజగౌరీ ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం రాతిదూలం లాగుడు పోటీలు ఉత్సాహంగా సాగాయి. పోటీల్లో గిరన్నగారి తిమ్మప్ప ఎద్దులు ప్రథమస్థానంలో నిలిచాయి. ఆయనకు గ్రామపెద్దలు రూ.10 వేల నగదు బహుమతిని అందజేశారు. ద్వితీయ బహుమతి కింద రూ.5వేల నగదును రైతు గురుప్రసాద్, తృతీయ బహుమతిగా రూ.3 వేల నగదు తిమ్మప్పకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ దుగ్గిరెడ్డి, సర్పంచు కురుబ వన్నప్ప, మాజీ సర్పంచు లోకేష్‌గౌడ్, నాయకులు సురేష్‌రెడ్డి, హనుమంతరెడ్డి, మనప్పాచారి, మబ్బాషా తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి



మాట్లాడుతున్న డీఆర్‌సీ డీడీఏ మద్దిలేటి

కళ్యాణదుర్గం: రైతులు పొలాల్లో భూసార పరీక్షలను తప్పనిసరిగా చేసుకోవాలని డీఆర్‌సీ కేంద్రం డీడీఏ మద్దిలేటి సూచించారు. స్థానిక కళ్యాణదుర్గం ఆర్‌బీకేలో మంగళవారం ఏడీఏ యల్లప్ప, ఏఓ జగదీష్‌తో కలసి ఆర్‌బీకే సిబ్బంది, రైతులకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీడీఏ మాట్లాడు భూసారాన్ని పెంచుకోవడానికి పొలంలో పశువుల ఎరువులను వేసుకోవాలన్నారు. పెసలు, అలసంద, జీలుగ తదితర సేంద్రియ కర్బనాన్ని పెంచే పంటలను సాగు చేయాలన్నారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష ఫలితాల విశ్లేషణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో 18 ఆర్‌బీకేల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పూలేకు ఘన నివాళి



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

రాయదుర్గంటౌన్: వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని 21వ వార్డు మారెమ్మగుడి ఏరియాలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలసి పూలే చిత్రపటానికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పూలే ఆశాలయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, పార్టీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్లు వార్డు ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు హెచ్‌ఐవీ నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమత, రైడ్స్ ప్రాజెక్టు మేనేజర్ మహేష్, కౌన్సిలర్ రవిప్రసాద్ పాల్గొన్నారు.

జగన్‌తోనే సొంతింటి కల సాకారం



లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి



పైప్‌లైన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కల సాకారం చేస్తూ రూ. లక్షల విలువ చేసే స్థలం అందించి పక్కా ఇల్లు కూడా మంజూరు చేశారని, లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణాలను ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక వీరశైవ కల్యాణ మండపంలో పట్టణంలోని జగనన్న లేఅవుట్లలో ఇంటి నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల సమస్యలు తెలుసుకునేందుకు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళి అధ్యక్షతన ముఖాముఖి సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం 3,500 ఇళ్లు మంజూరు చేసిందన్నారు. ఇందులో 1,747 మంది ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లో, 1,753 మంది సొంత స్థలాల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టారన్నారు. 394 మంది ఇంటి నిర్మాణాలు ప్రారంభించలేదన్నారు. 454 మంది కేవలం బేస్‌మట్టం కట్టుకుని ఆగిపోయారన్నారు. జిల్లాలోనే అత్యధికంగా ప్రభుత్వం ద్వారా ఇళ్లు మంజూరు చేయించామన్నారు. జగనన్న లేఅవుట్‌లలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. ఇంటి నిర్మాణానికి ఎస్‌హెచ్‌జీ ద్వారా మహిళలకు రూ.35 వేలు సున్నా వడ్డీతో రుణాలు, ఉపాధి జాబ్ కార్డు కలిగిన మహిళలకు రూ.25 వేలు అదనంగా అందిస్తారన్నారు. లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేస్తే ఇళ్లు రద్దు అయ్యే ప్రమాదం ఉందన్నారు. డిసెంబర్ 15లోగా ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. అనంతరం లబ్ధిదారుల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి కుష్బూ కొఠారి, ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి, కమ్మ, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, వెంకటేష్, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్, హౌసింగ్, డీఈ హనుమప్ప, ఏఈ అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

ఉరవకొండ: పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక రంగయ్యశెట్టి ఇంటి వద్ద నుంచి వాసవీ కల్యాణ మండపం వరకూ రూ.5 లక్షలు, శాంతినగర్‌లో రూ.1.50 లక్షల ఎఫ్ఎఫ్‌సీ నిధులతో మంజూరైన పైప్‌లైన్ నిర్మాణాలకు మాజీ ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రంగావీధిలో ఎఫ్ఎఫ్‌సీ నిధులు రూ.1.80 లక్షలు , కొలిమివద్ద రూ.3 లక్షలు, వాల్మీకి కల్యాణ మండపం వద్ద రూ.3.80లక్షలతో పైప్‌లైన్ పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, వార్డు సభ్యురాలు ఓబుళమ్మ, కోఆప్షన్ సభ్యుడు పామిడి సలీం, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టండి



మాట్లాడుతున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ , పక్కన పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

కళ్యాణదుర్గం: జనరంజక పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీపై ప్రతిపక్షాలు చేసే కుట్రలను సోషల్ మీడియా సైనికులు తిప్పికొట్టాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యతో కలిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా పార్టీకి గుండె లాంటిదన్నారు. పార్టీ కార్యక్రమాలను అంతర్గతంగా ప్రజల్లోకి తీసుకెళుతూ ప్రభుత్వానికి అండగా నిలబడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా పని చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో కో ఆర్డినేటర్లు ప్రభుత్వం చేస్తున్న మంచిని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీల్లో జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ ఉండాలన్నారు. ప్రతిపక్షాలకు విమర్శలు చేసేందుకు అవకాశం ఇవ్వకుండా జరిగిన అభివృద్ధిపై పూర్తి వివరంగా గణాంకాలతో పోస్టులు పెట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు మరింత కీలకం కావాలన్నారు. అనంతరం పైలా నరసింహయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని సూచించారు. కలసికట్టుగా పార్టీని ముందుకు తీసుకెళ్తూ నిబద్ధతతో పనిచేయాలన్నారు. అనంతరం కో ఆర్డినేటర్లకు పార్టీకి సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బాలు, మండల కన్వీనర్లు గంగన్న, మల్లి, భరత్, నవీన్, ఇమ్దాద్, బాబు, లక్ష్మణ్, నాయకులు పెరుగు తిమ్మరాజు, ఉమేష్‌రెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీయొద్దు



మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

రాయదుర్గం: ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీసేలా టీడీపీ నాయకులు వ్యవహరించడం మానుకోవాలని జయంతి సుబ్రమణ్యం, తాయి సురేష్, తాయి రాజశేఖర్, హనగ హరి హెచ్చరించారు. టీటీడీ దర్శనం పేరిట అబాంఢాలు వేయడం సరైంది కాదని రాయదుర్గంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వారు విలేకరుల సమావేశంలో ఖండించారు. ఈ సందర్భంగా జయంతి సుబ్రమణ్యం మాట్లాడారు.. ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం అభివృద్ధి కోసం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి రూ.4.15 కోట్లు మంజూరు చేయించుకొచ్చి శరవేగంగా అభివృద్ధి పనులు చేయిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మ్యాచింగ్ గ్రాంట్ కోసం రూ.30 లక్షలు అవసరమని తమ దృష్టికి తీసుకురావడంతో తమ సామాజిక వర్గం నుంచి మెజార్టీ మొత్తం చెల్లించుకున్నామని వివరించారు. ఆ కృతజ్ఞతతో తమ విజ్ఞప్తి మేరకు టీటీడీ దర్శనం చేయిస్తే రాజకీయ రంగుపూసేలా వ్యవహరించడం సరైందికాదని ఖండించారు. వివాదాలకు దూరంగా ఉండే తమపై బురదజల్లేలా వ్యవహరించడం మానుకోవాలన్నారు. మీరు కూడా దర్శనం కల్పిస్తామంటే మా ఆర్యవైశ్యులంతా రావాడానికి సిద్ధంగా ఉన్నామని హితవుపలికారు. కుట్ర రాజకీయాలకు తమను వాడుకోవడం పద్ధతి కాదన్నారు.

తగ్గిన నీటి ప్రవాహం

బొమ్మనహాళ్: తుంగభద్ర జలాశయం నుంచి వచ్చే ఎగువ కాలువ (హెచ్చెల్సీ)కు సరిహద్దులోని 105వ కిలోమటర్ వద్ద నీటి ప్రవాహం తగ్గిపోయింది. మంగళవారం నాటికి 200 క్యూసెక్కులకు పడిపోయింది. ఆంధ్రా వాటా కింద 16.097 టీఎంటీల నీరు రాగా 20వ తేదీ నాటికి నీటి వాటా ముగిసిపోవడంతో అదనంగా మరో 1 టీఎంసీ నీరు వచ్చాయి. దీంతో మంగళవారం ఉదయానికి సరిహద్దులో 105వ కిలోమీటర్ వద్ద ప్రవాహం తగ్గింది.

వివాహిత ఆత్మహత్యాయత్నం

కళ్యాణదుర్గం: పట్టణంలోని వడ్డే కాలనీకి చెందిన శిరీష (24) మంగళవారం ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వేరు కాపురం పెట్టేందుకు భర్త ఒప్పుకోకపోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళారు. అక్కడి వైద్యుల సూచన మేరకు ఆమెను అనంతపురం తరలించారు.

గజగౌరీదేవికి ఘనంగా చక్కెర హారతులు





ఉద్దేహాళ్, గెనిగెరలో గజగౌరీదేవికి చెక్కర హారతులు తీసుకెళ్తున్న మహిళలు

బొమ్మనహాళ్/కణేకల్లు/విడపనకల్లు/వజ్రకరూరు: బొమ్మనహాళ్ మండలంలోని ఉద్దేహాళ్, ఉంతకల్లు, బొమ్మనహాళ్, నేమకల్లు, కురువళ్లి, సిద్దరాంపురం, గోనేహాళ్, శ్రీధరఘట్ట, శింగానహళ్లి, కృష్ణాపురం, లింగదహాళ్, కొలగానహళ్లి, దేవగిరి క్రాస్ తదితర గ్రామాల్లో గజగౌరీ దేవికి మహిళలు హారతులు సమర్పించారు. ఉత్సవాల్లో భాగంగా చెక్కభజన కార్యక్రమాలు, వివిధ సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఉదయం తెల్లవారుజామున గజగౌరీ దేవి ఊరేగింపు నిర్వహించి అనంతరం నిమజ్జనోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే కణేకల్లు మండలంలోని యర్రగుంట, గెనిగెర, బ్రహ్మసముద్రం, బెణికల్లు, 43ఉడేగోళం, కణేకల్లు, మాల్యం తదితర గ్రామాల్లో గజగౌరి అమ్మవారికి భక్తులు చెక్కర హారతులతో పూజలు చేపట్టారు. విడపనకల్లు మండలంలోని పాల్తూరులో గజగౌరీదేవి రథోత్సవంలో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే విడపనకల్లులో కడ్లే గౌరమ్మ వేడుకలు ప్రారంభించారు. వజ్రకరూరు మండలంలోని పీసీ.కొత్తకోటలో ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, ఆర్కెస్ట్రా ఆకట్టుకుంది.





పాల్తూరు, పీసీ కొత్తకోటలో అమ్మవారికి హారతులు సమర్పిస్తున్న మహిళలు

రాయదుర్గం మీదుగా హంపీ ఎక్స్‌ప్రెస్

రాయదుర్గంటౌన్: హుబ్లీ నుంచి బళ్లారి, గుంతకల్లు మీదుగా మైసూరుకు రాకపోకలు సాగించే హంపీ ఎక్స్‌ప్రెస్ రైలు(16591/16592)ను రెండు నెలల పాటు రాయదుర్గం మీదుగా నడపనున్నట్లు నైరుతీ రైల్వే ఏటీఎం బీఎల్ శివకుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశాంతి నిలయం(పుట్టపర్తి) బసన్న పల్లె స్టేషన్ల నడుమ రైలుమార్గం మరమ్మతుల కారణంగా నవంబర్ 30 నుంచి వచ్చే ఏడాది జనవరి 31 వరకూ హంపీ ఎక్స్‌ప్రెస్ రైలును బళ్లారి కంటోన్మెంట్, రాయదుర్గం, చిక్‌జాజూరు, అర్సికెర, యశ్వంత్‌పూర్ మీదుగా నడపుతామన్నారు. మార్పు చేసిన స్టేషన్ల మధ్య రైలు హాల్ట్ ఉంటుందా లేదా అనే విషయంలో రైల్వే అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో ప్రతిభ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని సెయింట్ థామస్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో ప్రతిభ కనబరించారు. గత ఆదివారం వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో ఏపీ రాష్ట్ర ఓపెన్ కుంగ్‌ఫూ, కరాటే ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలో విద్యార్థులు 12 స్వర్ణ పతకాలు, రెండు సిల్వర్ పతకాలతోపాటు రూరల్ చాంపియన్‌షిప్ సాధించినట్లు హెచ్ఎం ముకుంద్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థులను అభినందించారు. కరాటే మాస్టర్ ఇంతియాజ్, వ్యాయామ టీచర్ మోహన్ పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

రాయదుర్గంటౌన్: స్థానిక పురపాలకసంఘంలోని కౌన్సిల్ హాల్‌లో ఈ నెల 30న ఉదయం 10.30 గంటలకు కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప మంగళవారం తెలిపారు. సమావేశంలో పట్టణంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చిస్తామన్నారు. కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు, అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

నేడు 'గడప గడపకూ'..

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్లలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం కార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఉరవకొండని యోజకవర్గంలో గడప గడపకూ మన ప్రభుత్వం ముగింపు సందర్భంగామాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితో పాటు ఎంపీ తలారి రంగయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ, డీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత హాజరవుతారన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు హాజరు కావాలన్నారు

నేడు మంత్రి పర్యటన

కళ్యాణదుర్గం: పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో బుధవారం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ పాల్గొననున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం ఓ ప్రకటన విడుదలైంది. ఉదయం 9 గంటలకు 12వ వార్డులోని కొల్లాపురమ్మ ఆలయ సమీపంలో నిర్వహించే వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. అనంతరం 10 గంటలకు స్థానిక టీ సర్కిల్ సమీపంలో స్వయం ఉపాధి మహిళా సంఘాలు ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం అర్బన్ మార్కెట్‌ను మంత్రి ప్రారంభించనున్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

పశు వైద్య కేంద్రం నిర్మాణ పనుల పరిశీలన

బెళుగుప్ప: స్థానిక పశు వైద్య కేంద్రం నిర్మాణ పనులను బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, మండల పశువైద్యాధికారి రమేష్‌తో కలసి పశు సంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు వెంకటేష్ మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నిర్మాణం పూర్తయితే పశువులకు మెరుగైన వైద్య సేవలందుతాయన్నారు. కాగా నూతన భవన నిర్మాణానికి ఎంపీ తలారి రంగయ్య రూ.30 లక్షల నిధులను కేటాయించడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు.